



పంటను కాపాడుకునేందుకు నీటికోసం పొలంలో గుంత తీసుకున్న రైతు

వైజ్ఞానిక ప్రదర్శనలతో.. సృజనాత్మకత



వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనరసింహ

- రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నాం
- ప్రతీ పాఠశాలలోనూ సైన్స్ ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తాం
- చదువుతో పాటు విద్యార్థులకు సంస్కారాన్ని అందించాలి
- రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మహబూబ్‌నగర్/జడ్చర్ల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఎస్‌వీకేఎం విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన 817 ఎగ్జిబిట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలోచన రావడం, దానికి సృజనాత్మకతను జోడించడం, ఎందుకు అనే ప్రశ్న ఉత్పన్నం కావడంలోనే సైన్స్ దాగి ఉన్నదని అన్నారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులు సైన్స్‌పై ఎక్కువ దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థికి ఆలోచన వస్తే సరిపోదని, దానికి అనుగుణంగా వసతులు, ప్రోత్సహించే ఉపాధ్యాయులు ఉండాలన్నారు. తల్లిదండ్రుల తర్వాత స్థానంలో ఉన్న టీచర్లు విద్యార్థులను సైన్స్ రంగంలో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యరంగాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తోందని, గురుకుల పాఠశాలల్లో కూడా మెరుగైన వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రతీ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఉండాలని అన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేందుకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని అన్నారు. విద్యతోపాటు సంస్కారాన్ని అందించి సమాజానికి మేలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విద్యార్థులు చక్కని ఆవిష్కరణలు

(మిగతా 6లో..)



ప్రదర్శన తిలకించేందుకు స్కూల్ వద్ద బారులు కట్టిన విద్యార్థులు



నృత్యం చేస్తున్న విద్యార్థిని

విజ్ఞానం వినూత్నం

ప్రారంభమైన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

- 33 జిల్లాల నుంచి 817 ప్రయోగాలు రాక
- తిలకించడానికి తరలొచ్చిన విద్యార్థులు

7



ఆర్‌అండ్‌బీ రోడ్డు ప్రదర్శనను పరిశీలిస్తున్న మంత్రి దామోదర రాజనరసింహ, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్

అడుగంటిన ఆర్‌డీఎస్

- యాసంగి సాగుకు కష్టకాలమే
- బీడుగా మారనున్న 30 వేల ఎకరాలు
- తుమ్మిళ్ల లిఫ్టు వద్ద 289 అడుగులకు పడిపోయిన నీరు
- మన వాటాగా తుంగభద్ర డ్యామ్‌లో మిగిలింది మూడు టీఎంసీలే



వడ్డేపల్లి మండలం, తనగల వద్ద ఆర్‌డీఎస్ కాలువలో ఇంకిపోయిన నీరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ రైతులకు యాసంగి సాగుకు నీటి కష్టాలు తప్పడం లేదు. 2025 ఫిబ్రవరి చివరి వరకు సాగునీరు అందుతుందని అధికారులు ప్రకటించడంతో రైతులు మిరప, మొక్కజొన్న, పప్పుశనగ, వేరుశనగ తదితర పంటలు సాగుచేసుకున్నారు. కానీ, నిన్నటి వరకు తుమ్మిళ్ల లిఫ్టు పంపు వద్దకు చుక్కనీరు కూడా రాలేదు. దీంతో డీ-23 నుంచి దిగువకు సాగునీరు అందించే తుమ్మిళ్ల లిఫ్టు పంపు పదిరోజులుగా నడవడం లేదు. మరో టీఎంసీ నీటికోసం బుధవారం ఇండెంట్ పెట్టనున్నట్లు డ్యామ్ అధికారులు చెబుతున్నారు. కానీ ప్రస్తుతం యాసంగి పంటలకు సాగునీరు అందాలంటే ఉమ్మడి ఇండెంట్ పెట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇందుకు అలంపూర్ నియోజకవర్గ నాయకులు పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని రైతులు కోరుతున్నారు.

- అయిజటౌన్, ఆంధ్రజ్యోతి

6

ముఖ గుర్తింపుతో సరకులు

- పౌష్టికాహారం పక్కదారి పట్టకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు
- జిల్లాలో మొత్తం 589 కేంద్రాల్లో 25,435 మంది లబ్ధిదారులు



అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న చిన్నారులు

6

ప్రజలకు మరింత సేవ చేయాలి

- రాష్ట్ర స్థాయిలో సేవా పతకాలు రావడం అభినందనీయం : ఎస్పీ



సేవా పతకాలు పొందిన వారితో ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల క్రైం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ సేవలకు గుర్తుగా పోలీస్ అధికారులకు రాష్ట్ర స్థాయిలో సేవా పతకాలు రావడం అభినందనీయమని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 1వ తేదీన ప్రకటించిన సేవ పతకాలకు జిల్లా నుంచి ఎంపికైన హెడ్ కానిస్టేబుళ్లు నారాయణ, రవీందర్‌గౌడు, ప్రభాకర్‌రెడ్డి, పురేందర్, వెంకటస్వామిగౌడు లను మంగళవారం ఎస్పీ తన ఛాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ప్రజల మన్ననలు పొందేలా అధికారులు, సిబ్బంది చేసిన సేవలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని, లభించిన గుర్తింపుతో ప్రజలకు మరింత సేవ అందించేలా కృషి చేయాలని ఎస్పీ తెలిపారు.

'మార్కండేయ' ట్రయల్ రన్ విజయవంతం

బిజినేపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం శాయిన్‌పల్లి సమీపంలోని మార్కండేయ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్‌ల ట్రయల్ రన్ విజయవంతమైనట్లు వ్యవసాయ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ వాల్యా నాయక్ మంగళవారం రాత్రి తెలిపారు. మార్కండేయ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు కింద ఉన్న గ్రామాల ప్రజలకు తాగునీరు. రైతులకు సాగునీరు ఇచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి నీరు అందించాలని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డిల ఆదేశాల మేరకు పనులు పూర్తి చేసి మంగళవారం భారీ నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు పార్థసారథి, సత్యనారాయణ రెడ్డిలు ట్రయల్ రన్ చేపట్టినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత పూర్తి స్థాయిలో నీటి విడుదల చేపట్టి ఆయకట్టు రైతులకు, 15 తండాలకు, ఐదు గ్రామాలకు తాగు, సాగు నీరు ఇవ్వడమే లక్ష్యంగా పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

చెంచు పెంటల్లో మౌలిక వసతులు

-నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్



వీసీలో పాల్గొన్న కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): చెంచు పెంటల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ రాజభవన్ నుంచి గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ బదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్‌కు వివరించారు. నల్లమల ప్రాంత చెంచు పెంటల్లో నివసించే చెంచుల జీవనస్థితిగతులు, ఆర్థిక జీవన విధానంలో సమూల మార్పులను తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు. ప్రధానంగా సోలార్ వీధిలైట్లు, తాగునీటి సౌకర్యం కల్పించామని తెలిపారు. చెంచు పెంటల్లోని బాలబాలికల కోసం అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులతో పాటు పాఠశాలల అభివృద్ధి, మొబైల్ స్కూల్ ఏర్పాటు చేశామని వివరించారు. ఆర్థిక అభివృద్ధి కోసం పశుసంపద, పెరటికోళ్ల పెంపకం, అడవి ఉత్పత్తులైన తేనె, ఔషధ మొక్కలు తదితర వాటి కోసం కిరాణ షాపుల నిర్వాహణ వంటి చర్యలు తీసుకున్నామన్నారు. మరిన్ని పథకాలు అమలు చేసేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ సంతోష్ గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియజేశారు.

త్వరలో సీఎం దృష్టికి డిండి పంచాయితీ?

- ముఖ్యమంత్రి విదేశీ పర్యటన తర్వాత కలిసి వివరించాలని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల నిర్ణయం
- నీటి తరలింపు ప్రతిపాదన అమలులోకి వస్తే ఏడు జిల్లాల్లో అప్రతిష్ఠ పాలవుతామని వెంటాడుతున్న భయం

6



నీటితో కళకళలాడుతున్న డిండి ప్రాజెక్టు (ఫైల్)

సేద్యం చేసే ప్రతీ రైతుకు భరోసా

- రేపు వనపర్తి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన
- కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



కల్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి లబ్ధిదారులతో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి అర్బన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : సేద్యం చేసే ప్రతీ రైతుకు రైతు భరోసా ఇస్తామని, రైతులు ఎవరూ ఇతరుల మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగుయోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా అందుతుందని, అదే విధంగా భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు భరోసా ఇస్తామని తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉన్న నాయకులు రైతు భరోసాపై నిరసన తెలపడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో వాళ్ల నాయకుడి అవినీతిపై కప్పి పుచ్చేందుకు ఈ నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో జరిగిన అవినీతిపై వారి నాయకుడు హరీశ్‌రావు సూచన మేరకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చట్టపరంగా ముందుకెళ్తున్నారని తెలిపారు. ఇటీవలే ఒక నాయకుడు ముఖ్యమంత్రిపైన లేనిపోని విమర్శలు చేస్తున్నారని, నియోజకవర్గంలో కూడా అతను చేసిన అవినీతిపైన విచారణ ఉంటుందని హెచ్చరించారు. త్వరలోనే చెరువులు, కుంటలు, కృష్ణానది కబ్జాలు, వీధి లైట్ల మీద విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.673 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఒక్క రోజే 473 మంది లబ్ధిదారులకు రూ. కోటి 12 లక్షల 47వేల సీఎం సహాయనిధి చెక్కులు, 215 మంది లబ్ధిదారులకు రూ.2 కోట్ల 15 లక్షల 24వేల కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గురువారం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి భట్టి పర్యటన ఉంటుందని తెలిపారు. అదే విధంగా ఈ నెల చివరిలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా వనపర్తి నియోజక వర్గానికి రానున్నట్లు తెలిపారు. సమావేశంలో మునిసిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో రూ.1.08 కోట్ల అవినీతి

-పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కమిషనర్

నాగర్‌కర్నూల్ క్రైం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు చెల్లింపులో రూ.కోటి 8 లక్షలకు పైగా అవినీతి జరిగిందని, సమగ్ర విచారణ జరిపించాలని నాగర్‌కర్నూల్ మునిసిపల్ కమిషనర్ నరేష్‌బాబు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మునిసిపాలిటీలో 162 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారని, వారి వేతనాలు చెల్లింపులు కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ పి. రాములు, ఔట్‌సోర్సింగ్ విభాగంలో పని చేస్తున్న అల్లం రమేష్ కలిసి రూ.1.08 కోట్లకు పైగా అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మునిసిపాలిటీలో 2021 నుంచి 2024 ఆగస్టు వరకు ఔట్ సోర్సింగ్ సిబ్బంది కొంతమంది విధులకు హాజరు కాకపోయినప్పటికీ వారి పేరా బిల్లులు చేసుకుని స్వాహా చేసినట్లు తెలిసింది. మరికొంతమంది తమకు వేతనాలు సరిగ్గా రావడం లేదని ఆందోళన చేసినప్పుడు ఈ అవినీతి బయటకు వచ్చినట్లు స్థానికుల ద్వారా తెలిసింది. కమిషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు.

రేపటి నుంచి ధ్రువపత్రాల పరిశీలన



6

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు మృతి

మహబూబ్‌నగర్ జిల్లాలో నలుగురు

నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున దుర్మరణం

మరో నలుగురికి తీవ్ర గాయాలు

7

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



మాగనూరు కేజీబీవీలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో రహమతుద్దీన్

● మాగనూరు ఎంపీడీవో రహమతుద్దీన్

● ఎస్సీ బాలుర హాస్టల్, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో భోజనం పరిశీలన

మాగనూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో రహమతుద్దీన్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో భోజనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు హాస్టల్‌లోని వంట పాత్రాలను స్టోర్ రూంలను తనిఖీ చేశారు. బియ్యం, కూరగాయలు, తాగునీరు తదితర వాటిని చూశారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో కస్తూర్బాగాంధీ విద్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత శాతం తీసుకురావాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలోని పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

10న ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి



కోటకొండ పీహెచ్‌సీ డాక్టర్ ప్రతిభకు వినతిపత్రం ఇస్తున్న ఆశా కార్యకర్తలు

● ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి

నారాయణపేట, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం 10వ తేదీన ఎమ్మెల్యేల ఇళ్ల ఎదుట నిరసన చేపడుతున్నామని కోటకోండ పీహెచ్‌సీ డాక్టర్ ప్రతిభకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ ఆశలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో బాల్ నర్సమ్మ, అంజమ్మ, మంజుల, మహేశ్వరి తదితరులు ఉన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

మాగనూరు: ఆశా వర్కర్ల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 10వ తేదీన మక్తల్ ఎమ్మెల్యే ఇంటి ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయా లని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనే యులు పిలుపునిచ్చారు. ఆశా వర్కర్ల యూ నియన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పీహెచ్‌సీ ఫరాజ్‌పాషకు వినతిపత్రం ఇచ్చా రు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలకు కనీ స వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లను ఫిబ్రవరి నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో నిర్ణయించాలని వారు కోరారు. శాంతమ్మ, సత్యమ్మ, సుగుణమ్మ, భారతమ్మ, కృష్ణ, గౌరమ్మ, పద్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత



ప్రదర్శనల్లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించారన్నారు. ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, సహజ వ్యవసాయం వంటి ప్రధాన అంశాలపై ఆలోచనలకు విద్యార్థులు పదను పెట్టాలన్నారు. అలాంటి ప్రయోగాలను రూపొందించాలని చెప్పారు. మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అబ్దుల్‌కలామ్ చెప్పినట్లుగా కలలు కని.. వాటిని సాకారం చేసకోవాలన్నారు. యువ శాస్త్రవేత్తల ప్రదర్శనలు భవిష్యత్ తెలంగాణకు దిక్సూచి కావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్ ప్రయోగాలు ఉండాలన్నారు. గ్రామీణ విద్యార్థుల ఆవిష్కరణలు అద్భుతంగా ఉన్నాయన్నారు.

పేటెంట్ హక్కు కల్పించేందుకు కృషి

రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయన్నారు. రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు 33 జిల్లాల నుంచి 863 ప్రదర్శనలు వచ్చాయన్నారు. విద్యార్థులు ఆవిష్కరించిన వాటికి పేటెంట్ హక్కు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కలెక్టర్ విజయేందిరబోయి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు పాలమూరు జిల్లాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్య జీవితంలో ఉపయోగపడే ఆవిష్కరణలు ఆవిష్కరించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, మహబూబ్‌నగర్, దేవరకద్ర, మక్తల్ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహరెడ్డి, ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్‌లు మోహన్‌రావు, శివేంద్రప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్, ఎస్‌సీఆర్‌టీ డైరెక్టర్ రమేశ్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, ఎస్వీకేఎం ప్రిన్సిపాల్ ఎబనైజర్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

వృద్ధుల హక్కులు కాపాడుదాం

● న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఇందిర

నవాబ్‌పేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): వృద్ధుల సంరక్షణకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరై, మాట్లాడారు. 2007 చట్ట ప్రకారం తల్లిదండ్రుల పోషణ భారాన్ని పిల్లలు తీసుకోకపోతే చర్యలు తప్పవన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జరీన, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు జగపతిరావు, నస్కంటి నాగ భూషనం, మండల అధ్యక్ష కార్యదర్శులు చిగుళ్ల పల్లి నర్సింహులు, వెంకటేశ్వరప్ప, మాజీ సర్పంచ్ గోపాల్‌గౌడ్, రాజసింహుడు, రాములు పాల్గొన్నారు.

స్మార్ట్ ఇన్వెస్టర్‌పై శిక్షణ

పాలమూరు యూనివర్సిటీ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు మంగళవారం ఎన్ఎస్‌డీఎల్ ద్వారా స్మార్ట్ ఇన్వెస్టర్‌పై శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ అర్జున్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్ఎస్‌డీఎల్ అనేది భారతీయ సెక్యూరిటీస్ డిపాజిటరీ అని, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు ఐదు రోజులు ఆఫ్‌లైన్, 10 రోజులు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం అజయ్ ఉపాధ్యాయ్, వినయ్ ఎన్ఎస్‌డీఎల్ ఢిల్లీ ధ్రువీకరణ పత్రాలు అందిస్తారని తెలిపారు.

రైతు బజార్‌కు తాళం

హన్వాడ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : హన్వాడ కూరగాయాల మార్కెట్‌కు మంగళవారం రైతు సేవా సహకార సంఘం సిబ్బంది తాళం వేశారు. మార్కెట్ స్థలంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమిని చదును చేశారు. దీంతో సొసైటీ సిబ్బంది ఈ స్థలంలో కొత్త నిర్మాణలు చేపట్టరాదని రైతు బజార్ గేట్‌కు తాళం వేశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకొని వెంటనే తాళం తీయాలని గ్రామ కార్యదర్శికి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నోటీసులు ఇచ్చి తాళం వేయాలని, ఇలా వేయరాదని సొసైటీ సిబ్బందికి చెప్పి తాళం తీయించారు. అయితే ఇక్కడ గ్రంథాలయ నిర్మాణానికి మా వద్ద ఎలాంటి పర్మిషన్ తీసుకోలేదని, అందుకే తాళం వేశామని సొసైటీ సిబ్బంది తెలిపారు.



రైతు బజార్ గేట్‌కు వేసిన తాళం

పీయూ వీసీని కలిసిన పీడీలు



పీయూ వీసీని సన్మానిస్తున్న పీడీలు

పాలమూరు యూనివర్సిటీ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు యూనివర్సిటీకి పీఈసెట్ నిర్వహణ అప్పగించినందుకు అందుకు కృషి చేసిన వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్‌ను మంగళవారం పరిపాలన భవనంలోని వీసీ చాంబర్‌లో ఫిజికల్ డైరెక్టర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈసెట్ నిర్వహణను పకడ్బందీగా నిర్వహిస్తే, మరిన్ని సెట్‌ల నిర్వహణకు అవకాశం ఉంటుందన్నారు. ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ విల్లియం బాలరాజు, కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ కురుమూర్తి, వాలీబాల్ సెక్రటరీ చిన్న వీరయ్య, ప్రొఫెసర్ సత్యభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముఖ గుర్తింపుతో సరకులు



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

వనపర్తి రూరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే సరకులు పక్కదారి పట్టకుండా కేంద్ర ప్రభుత్వం మరో సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం అందించే సరకులు లబ్ధిదారులకే అందించేందుకు ముఖ గుర్తింపుతో హాజరు విధానం పాటించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. కేంద్రంలో చిన్నారులకు పూర్వ ప్రాథమికవిద్య, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించనున్నారు. వనపర్తి జిల్లాలో మూడు ప్రాజెక్టుల కింద 589 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో జీరో నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులు 21,046 మంది గర్భిణులు 2,165 మంది, బాలింతలు 2,224 మంది, మొత్తం 25,435 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో పోషకాహారలోపం కలిగిన వారు 108 మంది, ఎత్తుకు తగ్గ బరువు లేని వారు 592 మంది ఉన్నారు. చాలాచోట్ల సరకులు పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి వాటికి తావు లేకుండా ఉండేలా లబ్ధిదారులకు ముఖ ఆధారిత హాజరు విధానంలో సరకులు ఇవ్వాలని భావించింది. ఇక నుంచి మొదట లబ్ధిదారు ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. లబ్ధిదారుల ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని పోషణ్ ట్రాకర్‌లో నమోదు చేస్తేనే ప్రక్రియ పూర్తవుతుంది.

త్వరలో అమలు చేస్తాం..



ముఖ ఆధారిత యాప్‌తోనే సరకులు పంపిణీ చేయాలని డిసెంబరు నెలలోనే కేంద్రం నుంచి ఆదేశాలు వచ్చాయి. కానీ, అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఆలస్యమైనందున జనవరి నుంచి అమలు చేయనున్నాం. ప్రస్తుతం అంగన్‌వాడీ టీచర్లు ముఖ ఆధారిత ప్రక్రియ పనిలోనే ఉన్నారు. త్వరలోనే పూర్తవుతుంది.

- లక్ష్మమ్మ, డీడబ్ల్యూవో

అలంపూరు ఆలయాలను దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

అలంపూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాల్లో గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్ దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు వీరికి ఆలయ ఈవో పురేందర్‌కుమార్, అర్చకులు స్వాగతం పలికి స్వామి వారి ఆలయాల్లో అభిషేకం, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కల్వకుర్తి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాలలో 5వ తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జేపీనగర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఐదో తరగతి పరీక్ష రాసేందుకు అర్హులని, అలాగే 6, 7, 8, 9, తరగతుల బ్యాక్‌లాక్ ఖాళీలన్నింటికీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు అభ్యర్థులు ఈసేవ కేంద్రాలు, గురుకుల పాఠశాలల్లో సంప్రదించాలని, దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 2 అని ఆయన తెలిపారు.

రేపటి నుంచి ధ్రువపత్రాల పరిశీలన

● జిల్లా ఉపాధి కల్పనా అధికారి డాక్టర్ ప్రియాంక

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గద్వాలన్యూటౌన్, జనవరి7(ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో.. మెడికల్ కళాశాలలో టెక్నికల్, నాన్ టెక్నికల్ పోస్టుల కోసం నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలన రద్దు చేస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ ప్రియాంక మంగళవారం తెలిపారు. సోమవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'అమ్మకానికి టెక్నికల్ పోస్టులు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ బీఎం సంతోష్ స్పందించి ధ్రువపత్రాల పరిశీలనను రద్దు చేశారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జీవో 80 ప్రకారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పనిచేస్తుందన్నారు. కాబట్టి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో భర్తీ చేయవలసిన టెక్నికల్, నాన్ టెక్నికల్ పోస్టులకు గాను తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న సమాన అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత కల్పిస్తూ రేపు, ఎల్లుండి ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. తదుపరి మిగిలిన పోస్టుల కోసం నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ ఆదేశాల మేరకు భర్తీ చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ ధ్రువపత్రాల పరిశీలన ఉదయం 11 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఆమె తెలిపారు.

అడుగంటిన ఆర్‌డీఎస్



మాన్‌దొడ్డి శివారులో పొలాల్లో ఎండిన పిల్ల కాలువ



తుమ్మిళ్ల లిఫ్టు వద్ద పడిపోయిన నీటి మట్టం

అయిజటౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : నడిగడ్డలోని అలంపూర్ రైతులకు సాగునీటి వరప్రదాయని ఆర్‌డీఎస్ మాత్రమే. ఈ ఏడాది ఆర్‌డీఎస్ కెనాల్ పరిధిలో వానాకాలం పంటకు సాగునీరు సమృద్ధిగా అందినా, యాసంగికి మాత్రం ఇబ్బందులు కనిపిస్తున్నాయి. గత నెలలో హైదరాబాదులో జరిగిన సమావేశంలో యాసంగికి సాగునీరు అందించే అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం మేరకు ఆర్‌డీఎస్ పరిధిలోని ఆలంపూర్ రైతులకు 20 నుంచి 30 వేల ఎకరాలకు ఫిబ్రవరి చివరి వరకు సాగునీరు అందుతుందని అధికారులు ప్రకటించారు. జనవరి మొదటి వారంలోనే డీ-20 నుంచి డీ-29 వరకు యాసంగి వాటా సాగునీరు రైతులకు అందలేదు. దీంతో మిరప, మొక్కజొన్న, పప్పుశనగ, వేరుశనగ తదితర పంటలు వేసుకున్న రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆర్‌డీఎస్ కాలువలో నీరు రెండు అడుగులే

ఆర్‌డీఎస్ కాలువ తెలంగాణలోకి ప్రవేశించే డీ-12 సింధనూరు వద్ద ప్రస్తుతం నీటి పారుదల రెండు అడుగులు మాత్రమే ఉంది. ఈ ప్రవాహం డీ-16 మేడికొండ వరకు వచ్చేసరికి 1.5 అడుగులు, డీ-20 ఉప్పల వద్ద 0.5 అడుగులు నీరు కూడా పారటం లేదు. ఇక మిగిలిన తొమ్మిది డిస్ట్రిబ్యూటరీలకు ఇప్పటివరకు యాసంగి వాటా చుక్కనీరు పోలేదు. ఆర్‌డీఎస్ అధికారులు తుంగభద్ర డ్యామ్ నుంచి ఆర్‌డీఎస్‌కు యాసంగి వాటాగా వచ్చే ఐదు టీఎంసీల నీటిలో ఒక టీఎంసీ నీటిని 2024 డిసెంబరు 26న ఇండెంట్ పెట్టి తీసుకున్నారు. 2025 జనవరి 6వ తేదీకి 10 రోజులు గడిచినా తుమ్మిళ్ల లిఫ్టు పంపు వద్దకు చుక్కనీరు రాలేదు. దీంతో చేసేదేమిలేక డీ-23 నుంచి దిగువకు సాగునీరు అందించే తుమ్మిళ్ల లిఫ్టు పంపు పదిరోజులుగా నడవడం లేదు.

తుమ్మిళ్ల లిఫ్టు వద్ద నీటి నిల్వ 289 అడుగులే

తుమ్మిళ్ల లిఫ్టు నుంచి ఆర్‌డీఎస్‌కు సాగునీరు అందించాలంటే తుంగభద్ర నదిలో 292.5 అడుగుల మేరకు నీటినిల్వ ఉండాలి. కానీ ప్రస్తుతం 289 అడుగులకు పడిపోయింది. ఇక్కడ నీటి నిల్వను పెంచేందుకే అధికారులు ముందస్తుగా ఇండెంట్ పెట్టినా చుక్కనీరు చేరకపోగా, డ్యామ్‌లో మనవాటా ఒక టీఎంసీ నీరు ఖర్చయింది. మరో టీఎంసీ నీటికోసం బుధవారం డ్యామ్ అధికారులకు ఇండెంట్ పెట్టనున్నారు. ఇక మనవాటాగా మిగిలిన మూడు టీఎంసీల సాగునీరు కూడా మూడు వారాల్లోపు ఖర్చైపోయి రైతుకు మాత్రం డీ-20 నుంచి డీ-29 వరకు ఒక్క గుంటకు కూడా సాగునీరు పారే అవకాశం లేదు.

తుంగభద్ర డ్యామ్ నుంచి ఆంధ్రప్రదేశ్ వాటాగా 7.5 టీఎంసీలు, తెలంగాణ వాటాగా ఐదు టీఎంసీలు సాగునీరు వాడుకునే అవకాశం ఉంది. గతంలో రెండు రాష్ట్రాలు కలిపి 60:40 నిష్పత్తిలో ఇండెంట్ పెట్టి సాగునీటిని తీసుకునేవారు. అలంపూర్ నియోజకవర్గ నాయకులు పార్టీలకు అతీతంగా జోక్యం చేసుకుని రెండు రాష్ట్రాలు కలిపి ఇండెంట్ పెట్టించేందుకు చర్యలు తీసుకుంటే తప్ప ఈ ఏడాది యాసంగి పంటలు ఎండుతాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అప్పుల పాలవుతాం..



ఎనిమిది ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశాము. ఇప్పుడు కంకులు పట్టే దశలో ఉంది. ఇప్పుడు సాగునీరు రాకపోతే పంటమొత్తం ఎండిపోతుంది. ఇప్పటికే ఎకరాకు రూ20 వేల చొప్పున అప్పు చేసి రూ. 1.60 లక్షలు పెట్టుబడి ఖర్చులు పెట్టాను. సాగునీరందకుంటే కుటుంబం అప్పులపాలవుతుంది.

- యోహోసు రైతు, తుమ్మిళ్ల గ్రామం, రాజోళి

పంటలు ఎండుముఖం పట్టాయి..



నదిలో నీళ్ల లేకపోవటం వల్ల తుమ్మిళ్ల లిఫ్టు బంద్ ఉందని చెబుతున్నారు. మూడు ఎకరాల్లో మొక్కజొన్న, ఒక ఎకరంలో సీడ్ జొన్న పంట వేసుకున్నాను. ఇప్పటికే తడులు లేక పంటలు ఎండుముఖం పట్టాయి. మరో నాలుగైదు రోజుల్లో నీరు పారాలి. లేదంటే ఎండిపోయే ప్రమాదం ఉంది.

- రామన్‌గౌడు రైతు, పచ్చర్ల గ్రామం, వడ్డేపల్లి

నేడు మరో ఇండెంట్



ఆర్‌డీఎస్ రైతులకు యాసంగి సాగు కోసం డ్యామ్ నుంచి బుధవారం ఒక టీఎంసీ నీటిని తీసుకుంటున్నాం. ఇప్పటికే ఒక టీఎంసీ వాడుకున్నాం. కానీ అవి తుమ్మిళ్లకు చేరలేదు. తుమ్మిళ్ల వద్ద కనీసం 291.9 అడుగుల నీరు ఉన్నా రైతులకివ్వొచ్చు. కానీ 289 అడుగులే ఉండటం వల్ల పంపులకు నీరు అందటం లేదు.

- విజయ్ కుమార్‌రెడ్డి, ఆర్‌డీఎస్ ఈఈ

త్వరలో సీఎం వద్దకు డిండి నీటి పంచాయితీ?

- ముఖ్యమంత్రిని కలువనున్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

నాగర్‌కర్నూల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఏడు జిల్లాలకు వరప్రదాయినీగా ఉన్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేస్తే రాజకీయంగా దెబ్బతింటామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏదుల నుంచి డిండికి నీటిని తరలించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతుందని, ఈ క్రమంలో వస్తున్న వార్తల నేపథ్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి కోసం అనేక పోరాటాలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమానికి కూడా పాలమూరు వలసలు, ఆకలి చావులు కీలకంగా మారిన నేపథ్యంలో కృష్ణానదిపై చేపట్టిన ప్రాజెక్టుల్లో ఇతర జిల్లాలకు భాగస్వామ్యం కల్పించే అంశం వ్యతిరేకతకు దారి తీసింది. శ్రీశైలం డిండి రిజర్వాయర్ నిర్మాణంలో జిల్లావాసులు నిర్వాసితులుగా మారగా.. వారికి న్యాయం జరగకుండా ఇరత ప్రాంతాల వారికి సాగునీటి ప్రయోజనం చేకూర్చడం పట్ల సహజంగానే ఈ ప్రాంత వాసుల్లో ఆవేదన వ్యక్తమవుతోంది.

అంతుబట్టని కాంగ్రెస్ వైఖరి..

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి డిండికి నీటిని తరలించాలనే యోచనను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రతిపాదనకు వచ్చింది. అప్పట్లో జిల్లావాసులు, ప్రజలు, పౌర సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో అప్పటి ప్రభుత్వం వెనక్కి తగ్గింది. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో అప్పట్లో ఈ అంశాన్ని వ్యతిరేకించిన జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్నారు. ఏదుల రిజర్వాయర్ నుంచి డిండికి నీటి తరలింపు వ్యవహారం గతంలో వ్యతిరేకించిన జూపల్లి కృష్ణారావు మెడకు చుట్టుకుంది. ఏదుల నుంచి డిండికి నీటి తరలింపు వ్యవహారాన్ని మెజార్టీ ఎమ్మెల్యేలు వ్యతిరేకిస్తున్న క్రమంలో ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఈ నెల విదేశీ పర్యటనలో ఉండే అవకాశాలు ఉండడంతో ఆయన వచ్చిన తర్వాత కలువనున్నారు. ఇందుకు సంబంధించి కృష్ణానదిలో నీటి లభ్యత, గత 20 ఏళ్లగా వస్తున్న వరద జలాలు సానుకూల అంశాలు, వ్యతిరేకతలపై స్పష్టమైన నివేదిక రూపొందించినట్లు సమాచారం.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



చేపల విక్రయించే సంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కల్వకుర్తి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశించారు. గ్రామాలలో తాగు, సాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చూడాలని పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, మిషన్‌భగీరథ, విద్యుత్ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. వేసవిలో గ్రామాల్లో ప్రజలు తాగునీటి, విద్యుత్ సమస్య లేకుండా చూడాలని కోరారు. అభివృద్ధి పనులు చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అధికారులు, కల్వకుర్తి మాజీ సర్పంచ్‌లు ఆనంద్‌కుమార్, భూపతిరెడ్డి, నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సంజీవ్‌కుమార్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, కేశవరెడ్డి, నరసింహ, కిషన్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.



నోటికందిన ఆహారం.. గొంతు దిగక ముందే..

నోటిలో సీతాకోక చిలుక సహా చనిపోయిన పక్షి

ఆహారం కోసం వెతుకుతున్న ఓ పక్షికి గాలిలో ఎగురుతున్న సీతాకోక చిలుక కనిపించింది. వెంట పడి నోట కరుచుకున్నది. ప్రశాంతంగా తిందామని అక్కడే ఉన్న విద్యుత్ స్తంభం వద్ద తీగలపై వాలింది. వెంటనే షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగాయి. దీంతో కరెంట్ షాక్ కొట్టి పక్షి కింద పడిపోయింది. నోటికి చిక్కిన సీతాకోకచిలుక దాని గొంతులోకి దిగలేదు. రెండు జీవులూ ప్రాణాలు కోల్పోయాయి. మంగళవారం ఉదయం ఈ సంఘటన జరిగింది. మంటలను చూసిన స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. లైన్ ఇన్‌స్పెక్టర్ సర్వోత్తమ్, లైన్ మెన్ విఠల్, స్పాట్ బిల్లర్ వీరేశ్ అక్కడకు చేరుకున్నారు. యుద్ధ ప్రాతిపాదికన మరమ్మతు పనులు చేపట్టి, 15 నిమిషాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

- అయిజ, ఆంధ్రజ్యోతి

క్రైం కార్నర్

630 కిలోల నల్లబెల్లం పట్టివేత



స్వాధీనం చేసుకున్న బెల్లం, నిందితుడితో సీఐ కృష్ణ, సిబ్బంది

అచ్చంపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, ఆలం (పటిక)లను ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ కృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి నల్ల బెల్లాన్ని తీసుకొస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో మంగళవారం వారు అచ్చంపేట మండలంలోని హాజీపూర్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా, ఉప్పునుంతల మండలంలోని దేవదారికుంట గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి మారుతీ కారును తనిఖీ చేయగా 630 కిలోల నల్ల బెల్లం, 50 కిలోల ఆలం లభ్యమైంది. నిందితుడిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ సతీశ్, ఆంజనేయులు, బాలయ్య, నవీన్, బందీలాల్ పాల్గొన్నారు.

గంజాయి మొక్కల స్వాధీనం



శ్మశాన వాటిక వద్ద ఉన్న గంజాయి మొక్కలు

మిడ్జిల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండల కేంద్రంలోని శ్మశాన వాటిక వద్ద గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు సమాచారం అందడంతో ఎక్సైజ్ సీఐ కుకుడాల విప్లవరెడ్డి, ఎస్ఐ నాగరాజు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. అక్కడ పెంచుతున్న రెండు గంజాయి మొక్కలను గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఓ వెల్డింగ్ షాపులో గంజాయి తాగుతున్నట్లు అనుమానించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణా జిల్లా, నాగాయలంక గ్రామానికి చెందిన బాబ్జి (శ్యాంసుందర్)ను విచారించారు. తానే గంజాయి మొక్కలను పెంచుతున్న అతడు చెప్పడంతో అదుపులోకి తీసుకున్నారు. తహసీల్దార్ రాజు ఎదుట హాజు పరిచి, లక్ష రూపాయల పూచికత్తుతో బైండోవర్ చేశారు. ఎక్సైజ్ సీఐ వెంట హెడ్‌కానిస్టేబుల్ మురళి, కానిస్టేబుల్ సిద్ధార్థ, పోలీసులు మల్లేశ్, శ్రీనివాసులు ఉన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

వంగూరు/తాడూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : దుందుభీ వాగు పరివాహక ప్రాంతాల నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు, తాడూరు ఎస్‌ఐలు మహేందర్, గురుస్వామి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దుందుభీ వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న ఉల్పర గ్రామం వద్ద మంగళవారం తెల్లవారుజామున అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు లక్ష్మయ్య, లక్ష్మీనారాయణలపై కేసు నమోదు చేశారు. తాడూరు మండలంలోని ఎట్టిధార్‌పల్లి గ్రామానికి చెందిన బీరయ్య అనే వ్యక్తి అనుమతి లేకుండాతన ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా ఐతోలు గ్రామ సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

విజ్ఞానం.. వినూత్నం

ప్రారంభమైన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

» 33 జిల్లాల నుంచి 817 ఎగ్జిబిట్లు » అధిక సంఖ్యలో తరలివస్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, పోలేపల్లి టీఎస్ ఐఐసీ లోని ఎస్‌వీకేఎం పాఠశాలలో మంగళవారం ప్రారంభమైన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన వినూత్న ఆవిష్కరణలకు వేదికయ్యింది. రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన విద్యార్థులు 817 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇన్‌స్పైర్ విభాగంలో 298, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శినిలో 519 ప్రదర్శనలను ప్రదర్శించారు. వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లాలోని పలు పాఠశాలల నుంచి విద్యార్థులు అత్యధికంగా తరలి వచ్చి ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వినూత్నమైన ఆవిష్కరణలను 'ఆంధ్రజ్యోతి' పరిశీలించి, కొందరు విద్యార్థులతో మాట్లాడింది. వారు చేసిన ప్రయోగ వివరాలను, ప్రదర్శన ప్రత్యేకతలు, విశేషాలను తెలుసుకున్నది. ఆ వివరాలు..

- జడ్చర్ల, (ఆంధ్రజ్యోతి)

అంధుల కోసం ప్రత్యేకమైన చేతికర్ర

అగ్నిప్రమాదాలు, విద్యుత్ స్పార్క్‌లు, విషవాయువుల నుంచి అంధులకు రక్షణ కల్పించే పరికరాలను నాగర్ కర్నూల్ జిల్లా కాకతీయ హైస్కూల్ విద్యార్థులు ధనుష్, అర్నాన్ ప్రదర్శించారు. అంధులకోసం వారు ప్రత్యేక మైన చేతికర్రను రూపొందించారు. దాని కిందిభాగంలో, మధ్యలో సెన్సర్‌లను ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదాలు, విష వాయువులు వెలువడినప్పుడు సెన్సర్లు స్పందించి అలర్ట్ చేస్తాయి. చేతికర్రతో పాటు చేతులకు తొడుక్కొనే గ్లౌజ్‌లు, బూట్లను కూడా సెన్సర్‌లతో రూపొందించి ప్రదర్శించారు.



తాను తయారు చేసిన చేతికర్ర, బూట్లను చూపిస్తున్న ధనుష్



తాను రూపొందించిన హ్యాండ్ వాషింగ్ మిషన్‌తో నందిని

సులువుగా చేతులు శుభ్రం చేసుకునేలా..

విద్యార్థులు, చిన్నారులు సులువుగా చేతులను శుభ్రం చేసుకునేలా సరికొత్త ఆవిష్కరణను నాగర్‌కర్నూల్ జిల్లాలోని రాళ్లచెరువుతండా ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని నందిని రూపొందించింది. వాటర్ ట్యాంకులో ముందుగానే లిక్విడ్ కలిపిన నీరు ఉంటుంది. దానికి ఏర్పాటు చేసిన ట్యాప్‌కు సెన్సర్ అమర్చి ఉంటుంది. మట్టిలో ఆడుకున్న తర్వాత పిల్లలు ట్యాప్‌ను ముట్టుకునే అవసరం లేకుండా దానికింద చేతులు పెట్టగానే నీరు వస్తుంది. శానిటైజర్ కలిసే ఉంటుంది కాబట్టి సులువుగా చేతులు కడుక్కోవచ్చు.



తాను రూపొందించిన వాష్‌బేసిన్ వివరాలను తెలుపుతున్న సుప్రియ

పేషెంట్ వద్దకే స్మార్ట్ వాష్‌బేసిన్

అనారోగ్యంతో మంచానికే పరిమితమై న పేషెంట్ వద్దకే వచ్చే స్మార్ట్ వాష్ బేసిన్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా, దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సుప్రియ తయారు చేసింది. పేషెంట్ ఉపయోగించుకున్న అనంతరం, ఆ వాష్‌బేసిన్ అదంతకదే దూరంగా జరు గుతుంది. దానికి ఏర్పాటు చేసిన సెన్సార్ వల్ల, నల్లా వద్ద చేతులు పెట్టగానే నీరు వస్తుంది. దీంతో రోగి సులభంగా చేతులను శుభ్రం చేసుకోవచ్చు.



సెన్సర్ అద్దాల పనితీరును వివరిస్తున్న విష్ణుప్రియ

కళ్లు మూసుకుంటే బైక్ ఇంజన్ ఆఫ్...!

ద్విచక్రవాహనం నడుపుతున్నప్పుడు ఒక వేళ కళ్లు మూసుకుంటే వెంటనే అలర్ట్ చేయడంతో పాటు, ఇంజన్ ఆఫ్ అవుతుంది. అందుకోసం ద్విచక్రవాహనం నడిపే వ్యక్తి సెన్సర్ కలిగిన అద్దాలను ధరించాల్సి ఉంటుంది. వాహనం నడుపుతున్నప్పుడు అతడు కళ్లు మూసుకుంటే వెంటనే అలారం మోగడంతో పాటు, ఇంజన్ కూడా ఆగిపోతుంది. ఈ వినూత్నమైన ఆవిష్కరణను కామారెడ్డి జిల్లా మాచిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విష్ణుప్రియ రూపొందించి, ప్రదర్శించారు.

'ఫైవ్ మంత్రా' చాలా బాగుంది

» వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ

జడ్చర్ల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఫైవ్ మంత్రా డిజిటల్ కంటెంట్ చాలా బాగుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలేపల్లి టీఎస్‌ఐఐసీలోని ఎస్‌వీకేఎం పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి డిజిటల్ తరగతులను ప్రారంభించారు. డిజిటల్ బోర్డు సాయంతో విద్యాబోధనను పరిశీలించారు. 'ఫైవ్ మంత్రా' డిజిటల్ కంటెంట్ పుస్తకాలను ఆవిష్కరించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ పుస్తకాలను సొంత నిధులతో ఉచితంగా అందించినట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. డిజిటల్ విద్యాబోధనతో ఫలితాలు మెరుగుపడినట్లు అధికారులు ఇచ్చిన రికార్డుద్వారా తెలిసిందని తెలిపారు. టూడీ, త్రీడీ యానిమేషన్ ద్వారా బోధనతో విద్యార్థులకు పాఠ్యాంశాలు అద్భుతంగా అర్థం అవుతాయని చెప్పారు. అనంతరం రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



'ఫైవ్ మంత్రా' డిజిటల్ కంటెంట్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, కలెక్టర్ విజయేందిర బోయి, నాయకులు, అధికారులు

షాపూర్ కెనాల్‌కు భూ సేకరణ

» వనపర్తి ఆర్‌డీవో సుబ్రహ్మణ్యం

» తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల తనిఖీ



షాపూర్ గ్రామ శివారులో అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డీవో

ఖిల్లాఘణపురం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలంలో నిర్మించనున్న కర్నె తండా ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏర్పాటు చేయనున్న షాపూర్ కెనాల్ భూసేకరణ పనులను ఆర్డీవో సుబ్రహ్మణ్యం సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆ భూములకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. కాల్వ నిర్మాణంలో భూములను కోల్పోతున్న రైతుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపూర్ గ్రామ శివారులో, సర్వే నెంబర్లు 75, 76, 77, 78, 79లలో కాలువ నిర్మాణానికి నాలుగు ఎకరాలు, గణపసముద్రం రిజర్వాయర్ చెరువు కట్ట నిర్మాణానికి బండ్ పరిసరాల్లో 18 ఎకరాల భూమిని సేకరిస్తున్నామని, ప్రస్తుతం అవార్డు స్టేజీలో ఉందని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. ముంపు రైతులు అధిక మొత్తంలో పరిహారం కోరుతున్నందున, ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోందని వెల్లడించారు. కాలువ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అటవీ ప్రాంతాల్లో కాలువ నిర్మాణానికి అనుమతుల కోసం ప్రతిపాదనలను పంపించినట్లు తెలిపారు. ఆయన వెంట భూ సేకరణ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆశన్న, మండల సర్వేయర్ ఆనంద్, తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగి కురుమూర్తి పాల్గొన్నారు.

వెట్టి చాకిరీ నుంచి ముగ్గురికి విముక్తి



బాధితులతో ఎస్ఐ రామన్‌గౌడ్, ట్రేడ్ యూనియన్ నాయకులు

పెంట్లవెల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : చేపల వేటలో వెట్టిచాకిరీ చేస్తున్న ముగ్గురికి పోలీసులు విముక్తి కల్పించారు. ఎస్ఐ రామన్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, మంగళగిరి ప్రాంతానికి చెందిన సుభాన్, శ్రీమన్నారాయణ, సలీంలు కృష్ణానదిలో చేపలు పట్టేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లికి వచ్చారు. స్థానిక మత్స్యకారులు వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయం నేషనల్ ట్రేడ్ యూనియన్ నాయకులకు తెలియడంతో వారు ఎస్ఐ రామన్ గౌడ్‌కు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లి బాధితులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వారిని స్వగ్రామానికి పంపిస్తామని ఎస్ఐ తెలిపారు.

రేపు ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలికల క్రికెట్ జట్టు ఎంపికకు ఈ నెల తొమ్మిదిన పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ అండర్-19 సెక్రటరీ పాపిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డీఎస్‌ఏ స్టేడియంలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హు లైన క్రీడాకారులు ఉదయం తొమ్మిది గంటలకు పదవ తరగతి మెమో జిరాక్స్ బోనఫైడ్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని సూచించారు.

కరాటేలో విద్యార్థినుల హవా

బల్మూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నల్ జిల్లా, బల్మూరు మండల పరిధిలోని చెంచుగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చూపారు. హైదరాబాద్‌లోని జీడిమెట్లలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. కట్టర్ విభాగంలో కే.సంధ్య బంగారు పతకం, కే.అక్షిత, కే.వెన్నెల, కే.మంజుల, జే.షర్మిల వెండి పతకాలను సాధించారని మాస్టర్ సందీప్ తెలిపారు. వారికి మాస్టర్ శ్రీనివాసులు, శివకోటి, విజయ్ కుమార్‌లు బహుమతులను ప్రదానం చేశారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురి మృతి

» దేవరకద్ర మండలంలో కారు, టిప్పర్ ఢీకొని ఇద్దరు.. » మూసాపేట మండలంలో స్కూటీ, లారీ ఢీకొని ఒకరు..

» జడ్చర్ల మండలంలో ఆర్టీసీ బస్సు ఢీకొని మరొకరు.. » బాలానగర్ మండలంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు..

నాగర్‌కర్నూల్ మండలంలో స్కూటీ ఢీకొని వృద్ధుడి మృతి

దేవరకద్ర/ మూసాపేట/ జడ్చర్ల/ బాలానగర్/ నాగర్‌కర్నూల్ క్రైం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరదక్ర మండలం పెద్దగోప్లాపూర్ స్టేజీ సమీపంలో కారు, టిప్పర్ ఢీకొని ఇద్దరు మృతి చెందారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. దేవరకద్ర ఎస్ఐ నాగన్న కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం లిమ్‌సూర్ గ్రామానికి చెందిన బస్వరాజు (45), జంగం మూర్తి (65)తో పాటు చెన్నయ్య, మల్లికార్జున్, అమర్‌నాథ్, మల్లన్న ఆరుగురు కారులో తీర్థయాత్రలకు వెళ్లారు. మంగళవారం యాదగిరిగుట్ట దర్శనం అనంతరం రాయిచూరుకు వెళ్తుండగా పెద్దగోప్లాపూర్ స్టేజీ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారు, టిప్పర్ ఎదురెదురుగా వస్తూ ఢీ కొన్నాయి. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జై ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఒకరు కారులో ఇరుక్కుపోవడంతో పోలీసులు ఎక్స్‌కవేటర్ సహాయంతో బయటికి తీశారు. గాయపడిన ఆరుగురిని అంబులెన్స్‌లో జిల్లా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఇద్దరు బస్వరాజు, జంగం మూర్తి మృతి చెందారు. మిగతా నలుగురి పరిస్థితి కూడా విషమంగా ఉన్నది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

- వనపర్తి జిల్లా మూసాపేట మండల పరిధిలో, జాతీయ రహదారిపై, కొమిరెడ్డిపల్లి శివారులో స్కూటీని లారీ ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మంగళవారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ ఎం.వేణు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు ముష్టి శివనారాయణ (65) స్కూటీపై భూత్పూర్ వైపు నుంచి కర్నూల్ వైపు వెళ్తుండగా, కొమిరెడ్డిపల్లి శివారులో వేగంగా వచ్చిన లారీ ఢీకొని, కొంతదూరం ఈడ్చుకెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడిన శివనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరుగగానే లారీ డ్రైవర్ పరార య్యాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

- రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపిన వివ రాలిలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్ పేట మండలం, కారూరు గ్రామానికి చెందిన లంకాల దామోదర్‌రెడ్డి (85) చికిత్స కోసం సోమవారం ద్విచక్రవాహనంపై మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. మంగళవారం ఉదయం స్వగ్రామానికి తిరిగి వెళ్తూ చాకలి గడ్డతండా సమీపంలో ద్విచక్రవాహనాన్ని రోడ్డు పక్కన ఆపాడు. రోడ్డుకు అటువైపు వైపు ఉన్న హోటల్‌కు వెళ్తుండగా, కర్నూల్ నుంచి హైదరా బాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. అతడి తలపై బస్సు చక్రం ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు సురేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

- మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. మంగళవారం ఉదయం ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ తిరుపాజీ కథనం మేరకు.. పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన సర్దార్‌సింగ్ (26) స్థానికంగా ఉన్న ఓ కంపెనీలో పని చేసేందుకు సోమవారం రాత్రి రైలులో బాలానగర్‌కు వచ్చాడు. స్టేషన్ నుంచి కంపెనీ వద్దకు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

- పొలానికి వెళ్లి వస్తున్న ఓ వ్యక్తిని స్కూటీ ఢీకొనడంతో మృతి చెందాడు. ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ మండలంలోని గుడిపల్లి గ్రామానికి చెందిన కానుగుల బాలయ్య (75) సోమవారం ఉదయం పొలానికి వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటికి తిరిగి వస్తుండగా, నాగపూర్ గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి స్కూటీపై నాగర్ కర్నూల్‌కు వెళ్తూ అతడిని ఢీకొన్నాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాల య్యను జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం మృతి చెందాడు. సంఘటనపై అతడి కుమారుడు మల్లయ్య ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



మూసాపేట మండలం, కొమిరెడ్డిపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ కింద ఇరుక్కుపోయిన స్కూటీ

ఇంటర్వ్యూ..

పశు ఉత్పాదకతకు అనువైన కాలం

» పశువైద్యాధికారి భువనేశ్వరి



ఎర్రవల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా చలికాలంలో గేదెలు, ఆవుల్లో ఎద లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయని, పాడి రైతులు అప్రమత్తంగా ఉండి ఎద లక్షణాలను గుర్తించి, తమ పశువులకు ఎద సూదులను వేయించుకోవాలని ధర్మవరం పశు వైద్యశాల వైద్యాధికారి భువనేశ్వరి అన్నారు. మంగళవారం ఆమె ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో మాట్లాడారు. పలు విషయాలు వెల్లడించారు.

పశువుల పట్ల చలికాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

చలికాలంలో వాతావరణం ఎక్కువ చల్లగా ఉంటుంది కాబట్టి, సాధ్యమైనంత వరకు పశువులను పాకలోనే ఉంచడం మంచిది. ఎండ ఉన్నప్పుడు మాత్రమే బయటికి వదలాలి.

పాడి పశువులకు ఎలాంటి మేత అందించాలి?

పాడిరైతులు పశువులకు పచ్చగడ్డి, ఎండుగడ్డితో పాటు అన్ని పోషకాలు అందేలా దాణా తప్పనిసరిగా అందించాలి.

లేగదూడల సంరక్షణ ఎలా చేయాలి?

పుట్టిన ప్రతీ లేగదూడకు రెండు రోజుల్లో టీటీ ఇంజక్షన్, విటమిన్-ఏ ఇంజక్షన్ వేయించాలి. పది నుంచి 15రోజుల మధ్యకాలంలో నులి పురుగుల నివారణ మందులు వేయడంతో లేగ దూడల మరణాల రేటును చాలావరకు తగ్గించవచ్చు. ఆరు నెలల వయస్సు వరకు నెలకోసారి నట్టల నివారణ మందు వేయడం వల్ల లేగదూడలు ఆరోగ్యవంతంగా ఉంటాయి.

పాడి రైతులకు మీరిచ్చే సందేశం?

పశువులకు సరైన పోషణ, పరిశుభ్రత, సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించడం చాలా ముఖ్యమైనవి. దీనివల్ల పశుసంపదను అభివృద్ధి చేయవచ్చు. నేషనల్ లైఫ్ స్టాక్ మిషన్ ద్వారా పాడిరైతులకు గొర్రెలు, కోళ్లు, పందుల పెంపకం, పీఎంఈజీపీ ద్వారా పాడిపశువులకు సబ్సిడీ రుణాలు ఉన్నాయి.

న్యూస్ బాక్స్

గ్రామీణులకు అందుబాటులో ఉండాలి

- డాక్టర్ సింధు

మానవపాడు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో విధులు నిర్వహించే ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డాక్టర్ సింధు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలకు, ఆశవర్కర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రస్తుతం గ్రామాల్లో హెచ్ఎంపీ వైరస్‌పై గ్రామాల ప్రజలు భయాందోళనకు చెందవలసిన ప్రమాదంలేదని, శీతకాలంలో అస్తమా ఊపిరితిత్తుల వ్యాధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి వచ్చే అవకాశం ఉందన్నారు. సమావేశంలో చంద్రన్న, అనూష, సంధ్య పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ధరూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేవులపల్లి జడ్పీహెచ్ఎస్, ఉప్పేరు ఎంపీహెచ్‌హెస్‌ను మంగళవారం ఎంఈవో రవీంద్రబాబు తనిఖీ చేశారు. వంటగదులను పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని ప్రధానోపాధ్యాయులకు, వంట నిర్వాహకులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు.

ఉత్సవాలకు రావాలని ఏఐసీసీ కార్యదర్శికి ఆహ్వానం

ఇటిక్యాల, జనవరి 7(ఆంధ్రజ్యోతి): పెద్ద దిన్నె గ్రామంలో ఈనెల 10వ తేదీ నుంచి నిర్వహించనున్న శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని కోరుతూ ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ చైర్మన్ జయసింహయ్య, కాంగ్రెస్ మండల నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, సోమిరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, తిమ్మన్న, ప్రశాంత్, రాజ్‌కుమార్, చాంద్‌బాష మంగళవారం ఆయనను కలిశారు.

ధరూరు జడ్పీహెచ్ఎస్‌కు ఎక్సలెన్సీ అవార్డు



హెడ్‌మాస్టర్‌కు ఎక్సలెన్సీ అవార్డును అందజేస్తున్న డాక్టర్ ప్రీతిరెడ్డి

ధరూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌కు జిల్లా బెస్ట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు దక్కింది. హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ప్రీతిరెడ్డి, సమగ్ర శిక్షా డైరెక్టర్ ప్రొఫెసర్ రాధారెడ్డి, హెచ్ఐసీసీ హైబిజ్ టీవీ అధినేత రాజగోపాల్ చేతులమీదుగా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్‌రెడ్డి (హెచ్ఐసీసీ హైబిజ్ టీవీ ఎక్సలెన్స్ అవార్డ్స్-2024) అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం రాఘవేంద్ర, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, శ్రీధర్ ఉన్నారు.

అక్రమంగా వేసిన గుడిసెలు తొలగించాలి

- కలెక్టరేట్ ఎదుట ఐడీఎస్ఎంటీ కాలనీ వాసుల ధర్నా



కలెక్టర్‌కు వినతి పత్రం అందించేందుకు వెళ్తున్న కాలనీవాసులు

గద్వాల న్యూటౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలంలో అక్రమంగా గుడిసెలు వేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ స్థలంలో పార్కులను ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం ఐడీఎస్ఎంటీ కాలనీ సభ్యులు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడీఎస్ఎంటి కాలనీ అధ్యక్షుడు నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఐడీఎస్ఎంటి కాలనీలో ఎల్.పి. నెం. 50/9. సర్వే నెంబర్ 773,774, 775, 784,784,785, 786 సర్వే నెంబర్లలో ఉన్న పదిశాతం ప్రభుత్వ స్థలంలో కొందరు నేతలు అక్రమంగా బినామీ పేర్లతో గుడిసెలు వేశారన్నారు.

వాస్తవానికి పదిశాతం ప్రభుత్వ స్థలంలో పార్కులను ఏర్పాటు చేసి ఆట స్థలాలకు కేటాయించడం జరుగుతుందని, కాని కొందరు అక్రమంగా గుడిసెలు వేయడం జరిగిందన్నారు. ఈ గుడిసెల్లో కొన్ని నిరుపయోగంగా ఉన్నాయని, అందులో జంతువులు మరణించి దుర్వాసన వెదజల్లడంతో పాటు విష సర్పాలు కూడా వస్తున్నాయన్నారు. దీంతో కాలనీవాసులు భయాందోళనకు గురౌతున్నారని. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి అక్రమంగా వెలిసిన గుడిసెలను తొలగించి అక్కడ పార్కును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ బీఎం సంతోష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఐడీఎస్ఎంటీ కాలనీ జనరల్ సెక్రటరీ టి.చెన్నకేశవులు ఉపాధ్యక్షుడు హనుమంతు, తెలుగు నర్సింహులు, సభ్యుడు సురేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

వైద్యం కోసం వచ్చే వారి పట్ల బాధ్యతగా మెలగాలి



అయిజ ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప

- జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప

అయిజ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రికి వైద్య కోసం వచ్చే వారి పట్ల సహృద్భావంతో మెలగాలని జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప అన్నారు. మంగళవారం అయిజ ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారిని ఉద్దేశించి మాట్లాడారు. గర్భిణీ స్త్రీల కాన్పులు ప్రభుత్వ ఆస్పత్రి నందు జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. సిజేరియన్ జరగకుండానే కాన్పులు చేయాలని తెలిపారు. సకాలంలో ఆస్పత్రికి రావాలని, నిర్దేశించిన విధులు పూర్తి చేయాలని తెలియచేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, టీకాల వేసే విషయంలో బాధ్యతయుతంగా ఉండాలి అన్నారు. విధుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన చట్ట పరమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీపీఓ కిరణ్మయి, ఎంహెచ్ఎన్పిఓ ప్రసూనరాణి, డాక్టర్ నాగరాజు, వరలక్ష్మి, శ్యామ్‌సుందర్, తిరుమలరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న హెచ్ఎం, ట్రస్ట్ బాధ్యులు

ధరూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అందజేసిన స్టడీ మెటీరియన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు నీలావతి విద్యార్థినీవిద్యార్థులకు సూచించారు. హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆధ్వర్యంలో మంగళవారం ధరూరు మండల పరిధిలోని అల్వాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు రత్నసింహారెడ్డి మాట్లాడుతూ సబ్జెక్టు వారీగా తయారు చేసిన స్టడీ మెటీరియల్ బాగా చదవి వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణానికి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న హౌసింగ్ డీఈ నాగేందర్

రాజోలి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన రాజోలిలో నిర్మించనున్న ఇందిరమ్మ మోడల్ భవన నిర్మాణానికి అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా హౌసింగ్ డీఈ నాగేందర్ మంగళవారం రాజోలిలోని పల్లెదవాఖాన పక్కన ఉన్న ఖాళీ స్థలంను పరిశీలించి ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రతి మండలంకు ఒక మోడల్ హౌస్ నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు ప్రభుత్వస్థలాన్ని పరిశీలిస్తున్నామని, అనంతరం ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని పలు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఖాజామొయినుద్దిన్, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి



ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే విజయుడు

- మంత్రులను. అధికారులను కలిసిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూరుచౌరస్తా, జనవరి7 (ఆంధ్రజ్యోతి): అలంపూరు అభివృద్ధికి సహకరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కను అలంపూరు ఎమ్మెల్యే విజయుడు కోరాడు. మంగళవారం అయన తన అనుచరులతో కలిసి హైదరాబాద్‌లో పలువురు అధికారులతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కను కలిశారు. అలంపూరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఎర్రవల్లి మండలానికి 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్, 33/11కేవీ సబ్ స్టేషన్‌కు, విద్య, వైద్యం, గ్రామీణ బీటీరోడ్ల నిర్మాణం, నూతన మండలాలకు కార్యాలయాల కల్పనకు నిధులు ఇవ్వాలని కోరారు.

అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిశారు. పలుగ్రామాలకు, రోడ్లు, ప్రభుత్వ భవనాల కోసం నిధులు కోరారు. ఆయన వెంట పరమేశ్వరెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఏఐసీసీ కార్యదర్శిని కలిసిన నాయకులు



సంపత్‌కుమార్‌కు పూలకుండీని అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజు, నాయకులు

వడ్డేపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని నివాసంలో ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను మంగళవారం వడ్డేపల్లి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజు, నాయకులు శాలువాతో సత్కరించి పూలకుండీ అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కె.జయరాజ్, అడ్డాకుల రాము, శేఖర్, రవిగౌడ్, ప్రసంగి, లక్ష్మణ్, అశోక్ ఉన్నారు.

రోడ్డు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● కలెక్టరేట్ వద్ద పిల్లిగుండ్ల కాలనీవాసుల ధర్నా

గద్వాల న్యూటౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డు పిల్లిగుండ్ల కాలనీలో ఉన్న ముడుపుల ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు మాజీ మునిసిపల్ చైర్మన్ అండదండలతో గుడిస్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నంలో ఉన్నారని, వారిపై వెంటనే చర్యలు తీసుకొని స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. ఈసందర్భంగా కాలనీ వాసులు రామకృష్ణగౌడు మాట్లాడుతూ.. ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న రోడ్డు స్థలాన్ని ఓ మాజీ మునిసిపల్ చైర్మన్ అండదండలతో ఆక్రమించి ప్రహరీ కట్టేందుకు యత్నించారు. కాలనీవాసులు అడగడానికి వెళ్లగా వారిపైకి మనుషులను పంపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు, మునిసిపల్ కమిషనర్ తెలిపారు.

గుడి సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఫంక్షన్ హాలు కట్టేందుకు యత్నిస్తున్నారని, దీనివల్ల కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఎదురవుతుందన్నారు. దీనిని వెంటనే నిలిపివేసి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ధర్నాలో జములమ్మ, సుజాత, క్రిష్ణ, సురేంద్ర, బానూజీ, శారద, లక్ష్మి, సత్య నాగరత్న, అరుణమ్మ, శివ ఉన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పిల్లిగుండ్ల కాలనీవాసులు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత : కేసు నమోదు

గద్వాల క్రైం, జనవరి 7(ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేయడంతో పాటు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఆ వివరాలిలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని తాయమ్మ గుడి నుంచి చర్చి వైపు అక్రమంగా గద్వాల మండల పరిధిలోని సంగాల గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేయడంతో పాటు ట్రాక్టర్‌ను సీజ్ చేశామన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జములమ్మ ఆలయంలో రద్దీ

గద్వాల, జనవరి 7(ఆంధ్రజ్యోతి) జములమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. సంక్రాంతి పండుగ తర్వాత పెళ్లిళ్లకు మంచిరోజులు ఉండటంతో చాలామంది భక్తులు నైవేద్యం సమర్పించడానికి వచ్చారు. గద్వాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారు.

అహోబిల మఠంలో ప్రత్యేక పూజలు

గద్వాల అర్బన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని స్థానిక పెద్దఅగ్రహారం అహోబిల మఠంలో ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు విశేష సేవలు నిర్వహిస్తున్నామని ఆలయ మేనేజర్, అర్చకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 10న పుష్ప సేవ రూ.200లు, ప్రసాద సేవలకు రూ.200లు చెల్లించాలని, ఈనెల 11న 108 నూతన పాత్రలతో క్షీరాన్న నివేదన 108మంది దంపతులకు మాత్రమే అవకాశం ఉంటుందని, ఈ సేవ కోసం రూ.500 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 13న శ్రీగోదాదేవి రంగనాథుల తిరు కల్యాణం ఉంటుందని, కల్యాణ సేవకు రూ.1200 చెల్లించి పాల్గొనాలని కోరారు.

సాంకేతిక విజ్ఞానం వల్లే పురోగతి



రోబోటిక్స్ టెక్నాలజీ పుస్తకాన్ని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల టౌన్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఆధునిక సమాజంలో అన్నిరకాల పురోగతికి శాస్త్ర, సాంకేతిక విజ్ఞానమే మూలాధారమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేటితరం విద్యార్థులు నూతన టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలన్నారు. మంగళవారం స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోబోటిక్స్ టెక్నాలజీపై ఏర్పాటు చేసిన ఒక రోజు వర్క్‌షాప్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. సోహం అకాడమీ కోఆర్డినేటర్ జశ్వంత్, ఇతర టీం సభ్యులు మాట్లాడుతూ సాంకేతికరంగంలో విద్యార్థులను ప్రోత్సహించడం కోసమే ఇలాంటి వర్క్‌షాప్‌లను తమ అకాడమీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో అందుబాటులో ఉన్న పరికరాల ఆధారంగా ప్రయోగపూర్వకంగా శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా రోబోటిక్స్ టెక్నాలజీకి సంబంధించిన బుక్‌లెట్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమోహన్, అధ్యాపకులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

గద్వాల న్యూటౌన్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ధరూర్ మండలం చింతరేవుల శ్రీనుకు రూ.13,500, ధరూర్ మండలం గుడ్డెందొడ్డి కృష్ణకు రూ.28,000, గద్వాల మండలం మదనపల్లికి చెందిన మొగిలన్న రూ.60వేల చెక్కును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వేణుగోపాల్, రఘువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, దౌలత్ ఉన్నారు.

ఇండోర్ స్టేడియంలో సమస్యలు పరిష్కరించాలి

● మునిసిపల్ చైర్మన్‌కు క్రీడా సంఘాల వినతి

గద్వాల టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉన్న పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో కాలుష్యం సమస్యలు పరిష్కరించాలని క్రీడాసంఘాల ప్రతినిధులు కోరారు. మంగళవారం మునిసిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దాదాపు 12ఏళ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన ఇండోర్ స్టేడియంలో ఇటీవల పలుసమస్యలు ఎదురవుతున్నట్లు చైర్మన్‌కు వివరించారు. సమీపంలోని కన్వెన్షన్ హాల్‌కు చెందిన ఎగ్జాస్ట్ ఫ్యాన్లు స్టేడియంలోకి ఉండటం వల్ల క్రీడాకారులకు, మార్నింగ్, ఈవినింగ్ వాకర్స్‌కు, క్రీడల ప్రాక్టీస్ కోసం విద్యార్థులకు తీవ్ర అసౌకర్యంగా మారిందన్నారు.దీంతో పాటు స్టేడియం సమీపంలోని ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా తగిన రక్షణ కల్పించాలని కోరారు. స్టేడియంలోని ఇండోర్ గేమ్స్‌కు సంబంధించిన హాల్స్‌లో సౌకర్యాలు మెరుగుపరచాలని, అన్నిరకాల క్రీడల నిర్వహణకు వీలుగా స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. సందర్భంగా మాట్లాడిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్, ఇండోర్ స్టేడియం సమస్యలను ఇప్పటికే కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తెచ్చామని తెలిపారు. కార్యక్రమంలో రవి, లక్ష్మణ్, నరసింహులు, కబడ్డీ నరసింహ, చందు ఉన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దని సమ్మె విరమణ

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి

గద్వాల టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సూచన మేరకు పౌరసరఫరాల శాఖ పరిధిలోని హమాలీలు సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి తెలిపారు. కార్మిక సంఘం రాష్ట్ర సంఘం నాయకులు మంత్రితో జరిపిన చర్చల సందర్భంగా త్వరలోనే సరుకుల ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన హమాలీ రేట్లను పెంచేందుకు సానుకూలత వ్యక్తం చేసినట్లు కార్మికులకు వివరించారు. రేట్ల పెంపు కోరుతూ గడచిన ఏడు రోజులుగా స్థానిక పౌరసరఫరాల శాఖ గోదాము వద్ద నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న కార్మికులు మంగళవారం సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు.

కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నరసింహ, హమాలీ యూనియన్ నాయకులు శివకృష్ణ, నరేష్, చిన్న, నందకిశోర్, ఆంజనేయులు, గోవిందు, మల్లన్న, హన్మేష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వంపై నమ్మకంతోనే సమ్మె విరమణ



సమ్మె శిబిరంలో నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

● ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు హుసేనప్ప

● సమ్మె విరమించిన సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు

గద్వాల టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆర్థికేతర అంశాలను సత్వరం పరిష్కరిస్తామని ప్రభుత్వం ఇచ్చినహామీపై నమ్మకంతోనే తాము చేపట్టిన నిరవధిక సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు హుసేనప్ప తెలిపారు. ప్రభుత్వంతో జరిపిన చర్చల సందర్భంగా నాన్ ఫైనాన్షియల్ అంశాలను వెంటనే పరిష్కరించడంతో పాటు ఉద్యోగుల క్రమద్దీకరణ, పే స్కేల్ అంశంపై మంత్రివర్గ ఉప సంఘం మూడు నెలల్లోగానే నివేదిక ఇచ్చేలా లభించిన హామీ గురించి ఉద్యోగులకు వివరించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో 30వ రోజు మంగళవారం సమ్మె శిబిరంలో మాట్లాడిన హుసేనప్ప, సమ్మె కొనసాగింపులో ఉద్యోగులు చూపిన ఐక్యత, సాహసం స్ఫూర్తిదాయకమన్నారు.

కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, మహిళా అధ్యక్షురాలు ప్రణీత, కేజీబీవీల స్పెషల్ ఆఫీసర్లు, ఉద్యోగులు ఉన్నారు.

జూరాల నీటి విడుదల ఎప్పుడు?

- అధికారులను కోరిన ఆయకట్టు రైతులు

గద్వాల, జనవరి 7(ఆంధ్రజ్యోతి): జూరాల కాలువ కింద యాసంగి సాగు చేయడానికి నీటి విడుదలపై ఉన్న సందిగ్ధంను తొలగించాలని తెలంగాణ రైతాంగ సమితి నాయకులు మంగళవారం కలెక్టర్ బీఎం సంతోష్ నీటి పారుదల శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వానాకాలం పంట సాగులో తెగుళ్ల వలన వ్యవసాయం చాలా కష్టంగా సాగిందని, తగిన దిగుబడి రాలేదని తెలిపారు. యాసంగిలో సాగు బాగుంటుందని రైతులు ఆశ పడుతున్నారని, ఎన్ని ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేస్తారు. ఎన్ని రోజుల వరకు విడుదల చేస్తారో త్వరగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య, కార్యదర్శి గోపాల్, జిల్లా అధ్యక్షుడు ఖాజా, కార్యదర్శి సత్యారెడ్డి, శేఖర్ ఉన్నారు.

పిల్లల్లో సృజనాత్మకత, నైపుణ్యం

- ఎంఈవో వెంకటేశ్వరరావు

కేటీదొడ్డి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు నేర్పిస్తే ఏదైనా నేర్చుకోగలరని, వారు సృజనాత్మకత, నైపుణ్యాలు కలిగి ఉంటారని మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని గువ్వలదిన్నె ప్రాథమికోన్నత పాఠశాలలో సబ్జెక్ట్ మేళా కార్యక్రమం నిర్వహించారు.

సబ్జెక్టుల వారీగా మూడు నుంచి ఏడవ తరగతి వరకు విద్యార్థులు వివిధ రకాల మెటీరియల్‌ను ప్రదర్శించి, వాటి గురించి వివరించారు. ఈకార్యక్రమానికి మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు, ఎంవీ ఫౌండేషన్ సభ్యులు హాజరయ్యారు.

ఘనంగా వివేకానంద జయంతి వారోత్సవాలు

అలంపూరు జనవరి7 (ఆంధ్రజ్యోతి): అలంపూరులోని ప్రభుత్వ ఉన్నత గాంధీ పాఠశాలలో మంగళవారం వివేకానంద జయంతి వారోత్సవాలును వివేకానంద యూత్ సొసైటీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యవ్యవస్థల విశ్లేషణ అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు.

ఎల్ల శివనాగరాజుకు మొదటి బహుమతి రూ.ఐదు వేలు, , రెండో బహుమతి మోక్షేశ్వర్ రూ.4వేలు, జూనియర్ కళాశాలకు చెందిన జబీనాకు మూడో బహుమతి రూ.మూడు వేలు, నాలుగో బహుమతి కస్తూర్బా కళాశాల విద్యార్థిని అనూష గెలుపొందారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

రాజోలి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాని యుటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు తిప్పన్న డిమాండ్ చేశారు. రాజోలి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండలంలోని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఐదునెలల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో ఖాజామొయినుద్దిన్‌కు వినతిపత్రం అందజేశారు.